1St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 268 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 06 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 268 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 06 September 2025 PAGES : 8 PRICE : 3/-


## ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

గురువులు చూపించిన దారిలో నడవడం వల్లే తాను స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకోగలిగానని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీచర్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. "పిల్లల జీవితాలను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. విద్యాశాఖలో ఏడాదిలో అనేక సంస్కరణలు తీసుకొచ్చాం. లీప్ మోడల్‌ను అందరం కచ్చితంగా అమలు చేయాలి. మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు ఏర్పాటు చేశాం. పిల్లలను యోగా, క్రీడలు, ఎన్‌సీసీ వైపు ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం. పుస్తకాల సంచులపై ప్రముఖుల ఫొటోలు ముద్రించాం. సర్వేపల్లి రాధాకృష్ణన్, డొక్కా సీతమ్మ -మిగతా 2లో



## భక్తవత్సలం నా జీవితంలో స్ఫూర్తి నింపారు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

టీచర్లను జీవితంలో ఎప్పుడూ మరిచిపోలేమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవంలో ఆయన పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేశారు. "పిల్లల్లో స్ఫూర్తిని కలిగించేది, మనలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బయటకు తీసేది గురువులే. భక్తవత్సలం అనే ఉపాధ్యాయుడు నా జీవితంలో స్ఫూర్తి నింపారు. నేను నిత్య విద్యార్థిని..

ప్రతి రోజు ఏదో ఒకటి నేర్చుకుంటా. సాధారణంగా రాజకీయ నాయకుల పిల్లలు చదువుకోరు. లోకేశ్ చదువు గురించి నా భార్యే చూసేది.. ఆ క్రెడిట్ ఆమెదే. డీఎస్సీ అంటే ఎప్పుడూ జాప్యం చేయను.. సమయానికి భర్తీ చేస్తా. ఒకప్పుడు టీచర్ల బదిలీలు జడ్పీ ఛైర్మన్ చేతిలో ఉండేవి. టీచర్ల బదిలీల్లో కౌన్సిలింగ్ ప్రక్రియ తెచ్చింది నేనే. కొన్ని ఉద్యోగాల్లో పురుషుల కంటే మహిళలే ఎక్కువ సంపాదిస్తున్నారు. తల్లికి వందనం పేరుతో పిల్లలు చదువుకునేందుకు అండగా ఉన్నాం.

ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం ఇస్తున్నాం"

నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు.. "భారత్‌లో ఉన్న కుటుంబ విలువలు ప్రపంచంలో ఎక్కడా లేవు. భార్యాభర్తలు పరస్పరం గౌరవించుకోవడం.. పిల్లల కోసం కష్టపడటం ఎక్కడా లేవు. ఈ విలువలు కాపాడుకుంటే చాలు..మన పిల్లలు ఏదైనా సాధిస్తారు. నేను ఉండగా ఉద్యోగులకు ఇబ్బంది రాదు.. రానివ్వను. ఉద్యోగుల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత నాది. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టీచర్లు తమ సిలబస్‌ను కూడా రీరైట్ చేసుకోవాలి. -మిగతా 2లో

## జగన్‌తో పాటు జైలుకెళ్లేందుకు సజ్జల సిద్ధంగా ఉండాలి: ఎమ్మెల్యే గోరంట్ల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

ప్రభుత్వాన్ని విమర్శించేందుకు సజ్జల రామకృష్ణారెడ్డికి ఏం అధికారం ఉందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలతో మాట్లాడించాలన్నారు. మాజీ సీఎం జగన్‌తోపాటు జైలుకు వెళ్లేందుకు సజ్జల కూడా సిద్ధంగా ఉండాలన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా హయాంలో చాలా దోచుకున్నారని, రైతులకు ధాన్యం బకాయిలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. వైకాపా నేతల విమర్శలకు తాము బెదిరిపోబోమని, వారు చేసిన దోపిడీలన్నీ బయటపెడతామని హెచ్చరించారు.



## సోషల్ మీడియాలో విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుంది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

ప్రభుత్వంపై సోషల్ మీడియాలో విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుందని హోంమంత్రి అనిత విమర్శించారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వైకాపా వద్ద ఏమైనా ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. ఆధారాలు చూపలేకపోతే క్రిమినల్, సివిల్ చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన పార్టీ నిర్లక్ష్యంగా బురద జల్లడం దుష్ప్రవర్తనే అని దుయ్యబట్టారు. "ఆధారాలు -మిగతా 2లో



## ఉపరాష్ట్రపతి పదవి రాజకీయ సంస్థ కాదు: ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉపరాష్ట్రపతి పదవి ఉన్నతమైన రాజ్యాంగబద్ధమైనది
అది సాధారణ రాజకీయ సంస్థ కాదని స్పష్టీకరణ
ఆ పదవిలో ఉండేవారికి న్యాయమూర్తి లక్షణాలుండాలి
తన గెలుపుపై పూర్తి విశ్వాసం ఉందన్న సుదర్శన్ రెడ్డి
ఎన్నికల్లో ఏ పార్టీ విప్ జారీ చేయలేదని వెల్లడి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

పలు పార్టీలు, స్వతంత్రులు బేషరతు మద్దతు ప్రకటించారు ఉపరాష్ట్రపతి పదవి సాధారణ రాజకీయ ఉద్యోగం కాదని, అది ఉన్నతమైన రాజ్యాంగబద్ధమైన పదవి అని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి -మిగతా 2లో

## భారత్‌కు దూరమయ్యాం - ట్రంప్ కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 04)

భారత్- అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే అర్థంలో మాట్లాడిన ఆయన.. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు."భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా" అని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు.ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## అవి తప్పుదారి పట్టించేవి.. పీటర్ నవారో వ్యాఖ్యలపై మండిపడిన భారత్



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 04)

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో ఇటీవల భారత్‌పై నోరుపారేసుకున్న విషయం తెలిసిందే. కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకుని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా భారత్ స్పందించింది. వీటిని తీవ్రంగా ఖండించింది. నవారో వ్యాఖ్యలపై దేశ విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అవి సరైనవి కావని.. తప్పుదారి పట్టించేవని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.భారత్, అమెరికాల మధ్య సంబంధాలు ఎంతో కీలకమని ఈ సందర్భంగా జైస్వాల్ పేర్కొన్నారు. "ఈ రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి. మన ఉమ్మడి ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువలు ఇందులో ఉన్నాయి" అని వెల్లడించారు.

## నేను అక్కడి వరకు వెళ్లానంటే కారణం నా టీచర్లే: మంత్రి నారా లోకేశ్

విజయవాడలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

175 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రభుత్వ విద్యలో 'ఆంధ్ర మోడల్' తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలుస్తామన్న లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 04)

తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఓ బ్యాక్ బెంచర్‌నని, అలాంటి తాను ప్రపంచ ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం వరకు ప్రయాణించగలిగానంటే, దానికి ఏకైక కారణం తన ఉపాధ్యాయులు చూపిన మార్గమేనని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. గురువు లేనిదే ఏ మనిషి ఉన్నత స్థానానికి చేరుకోలేడని, తన జీవితంలో తల్లి తర్వాత తాను అత్యంత గౌరవించేది ఉపాధ్యాయులనేనని ఆయన ఉద్ఘాటించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విజయవాడలోని ఏ-కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నాడు-మిగతా 2లో




## ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్..?



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 04)

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కొన్నేళ్లలో మరో ఘనత సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎలక్ట్రిక్ కార్ల సంస్థ టెస్లా విస్తరణ లక్ష్యాలు చేరుకుంటే.. ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద సంస్థ సీఈవోగా ఆయనకు భారీ మొత్తం సమకూరనుంది. దీంతో ఆయన సంపద అమాంతం పెరిగి ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా చరిత్ర సృష్టించే అవకాశం కనిపిస్తోంది.

ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ ఇప్పటికే తొలి స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం ఆయన సంపద విలువ సుమారు 400 బిలియన్ డాలర్లు. అయితే, రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం 1.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న కంపెనీ మార్కెట్ విలువను రానున్న పదేళ్లలో భారీగా పెంచాలని ప్రతిపాదించింది.

ఇందుకోసం రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్ మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరుతుంది. దాదాపు 900 బి.డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దీంతో మస్క్ సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోతుంది. మరోవైపు కార్పొరేట్ చరిత్రలోనే ఇది భారీ ప్రోత్సాహకంగా మిగలనుంది. అమెరికా అధ్యక్షుడితో ఎలాన్ మస్క్ విభేదాల తర్వాత టెస్లా షేర్లు భారీగా -మిగతా 2లో

# వెల్లి రావయ్య ఉండ్రాలయ్య



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 5)**

వినాయక నిమజ్జన కార్యక్రమాలు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు. భక్తులు ఎంతో ఉత్సాహంతో మండపాలలో ఏర్పాటుచేసిన వినాయకునికి పూజలు చేస్తున్నారు. వీధులలో మండపాలలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాలను నిమర్జనానికి తరలించే సమయంలో యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా విగ్రహం వెంట నడుస్తూ వీడ్కోలు పలికారు. పెద్దారవీడు మండలంలోని పెగళ్లపాడు గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమంలో లడ్డు వేలంపాట వేయగా ఆ గ్రామానికి చెందిన గుండ్ల ఎల్లయ్య గౌడు రూ. 2.19 లక్షలకు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామంలోని అందరు పాల్గొని వినాయకుని నిమజ్జనం చేశారు.

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా చెరుకూరి జ్యోతిర్మయి



**(షణ్ముఖ వెలుగు, కురిచేడు, సెప్టెంబర్ 5)**

కురిచేడు మండలం వెంగాయపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న చెరుకూరి జ్యోతిర్మయి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒంగోలులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయకుమార్, జిల్లా అధికారులు ఆమెకు ప్రశంసాపత్రం అందించి ఘనంగా సత్కరించారు.

# వాసవి స్కూల్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)**

మార్కాపురం పట్టణంలో వాసవి విద్యానికేతన్ నందు ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె రంగయ్య, ఏవో రంజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి, రంగయ్య ప్రసంగిస్తూ, "ఈ రోజు జాతి గౌరవించదగిన రోజు మనం అందరం సర్వేపల్లి రాధాక్రిష్ణ స్మరించుకోవాల్సిన రోజు అని కొనియాడారు. అలాగే ఈయన భారత యువత వేత్త, రాజకీయవేత్త, భారత దేశానికి మొదటి ఉపరాష్ట్రమతి, రెండవ రాష్ట్రపతి అని వివరించారు . అలాగే మన దేశ తొలి ఉపాధ్యక్షుడు అయిన స్వామల్లి గౌరవించుకొని మనం, నడవ, భోలు గౌరవం అంటే ఇచ్చిపుచ్చా కునేది, కాని గురువు అంటే ప్రతీక గరరవం అని కొనియాడారు. విద్యార్థులను మనం బాధించి వారిని ఉన్నిత శిఖరాలను అద్రోహించాలా కృషి చేయాలి అన్నారు. ఉపాధ్యాయుడు అంటే దేశ పౌరులన్నీ వివరించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

**మొదటి పేజీ తరువాయి**

# భక్తవత్సలం నా జీవితంలో స్ఫూర్తి నింపారు

పిల్లలకు ఎలాంటి సిలబస్ అవసరమో రివైజ్ చేసుకోవాలి. టెక్నాలజీ విషయంలో నేటితరం పిల్లలు చాలా ఫాస్ట్‌గా ఉన్నారు. సమాజంలో జరిగే మార్పులకు అనుగుణంగా కరిక్యులమ్ ఉండాలి. ఉపాధ్యాయులు కూడా నిత్యం అప్‌డేట్ కావాలి. పిల్లల్లో సృజనాత్మకతను పెంచే బాధ్యత గురువులదే"

అందుకే చుక్కా రామయ్యపై గౌరవం పెరిగింది

ఐఐటీ కోచింగ్ విషయంలో చుక్కా రామయ్య కచ్చితంగా ఉండేవారు. పదివేల మంది దరఖాస్తు చేస్తే వందమందికి ఐఐటీ శిక్షణ ఇచ్చేవారు. వందకు వందమందినీ ఐఐటీకి పంపేవారు.. అదీ ఆయన గొప్పతనం. ముఖ్యమంత్రిగా నేను సిఫారసు చేసినా సీటు ఇవ్వబోనని చెప్పేవారు. అందుకే చుక్కా రామయ్య అంటే గౌరవం పెరిగింది.. పిలిపించి మాట్లాడా. మీ కోచింగ్ ప్రత్యేకత ఏమిటని అడిగి తెలుసుకున్నా" అని సీఎం తెలిపారు.

# పభుత్వ విద్యను రాజకీయాలకు దూరంగా ఉంచాం

పేర్లు పెట్టాం. చంద్రబాబు అంటేనే డీఎస్సీ.. డీఎస్సీ అంటే చంద్రబాబు. ఆయన ఆధ్వర్యంలో 13 డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి 1,83,000 టీచర్ పోస్టులు భర్తీ చేశారు. మొన్నటి డీఎస్సీపై 70 కేసులు పెట్టారు.. అయినా వెనక్కి తగ్గలేదు. న్యాయపరమైన సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాం" అని లోకేశ్ వివరించారు.

# సోషల్ మీడియాలో విష ప్రచారమే వైకాపా పనిగా పెట్టుకుంది

లేకుండా నాయకులను కించపరచడం మంచిది కాదు. ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదు. కల్పిత ఆరోపణలను ప్రచారం చేయడం వాక్ స్వాతంత్ర్యం కాదు. న్యాయమైన రాజకీయ చర్చను మేం స్వాగతిస్తాం. ఉద్దేశపూర్వక అబద్ధాలపై చట్టం పూర్తిస్థాయిలో కఠినంగా వ్యవహరిస్తుంది" అని అనిత హెచ్చరించారు.

## ఉపరాష్ట్రపతి పదవి రాజకీయ సంస్థ కాదు: ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి

అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆ పదవిలో కూర్చునే వ్యక్తికి న్యాయమూర్తికి ఉండాల్సిన లక్షణాలైన నిష్పక్షపాతం, హేతుబద్ధత, న్యాయమైన వైఖరి తప్పనిసరిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గౌహతిలో ఆయన మీడియాతో మాట్లాడారు."ఉపరాష్ట్రపతి కార్యాలయాన్ని రోజువారీ రాజకీయాలతో ముడిపెట్టి చూడకూడదు. మాటల్లో, చేతల్లో, పనుల్లో నిష్పక్షపాతంగా, న్యాయంగా వ్యవహరించే గుణం ఆ పదవికి అవసరం. ఉపరాష్ట్రపతి పదవిపై నాకు ఉన్న అవగాహన ఇదే" అని సుదర్శన్ రెడ్డి వివరించారు. సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థిగా ఆయన బరిలో ఉన్నారు. అయితే, మాజీ ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ పదవీకాలం ముగియకముందే రాజీనామా చేయడంపై వ్యాఖ్యానించేందుకు ఆయన నిరాకరించారు.

ఈ సందర్భంగా తన గెలుపుపై సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఏ పార్టీ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసే అవకాశం లేదని, సభ్యులు తమ అంతరాత్మ ప్రబోధం మేరకు ఓటు వేయవచ్చని గుర్తుచేశారు. "పార్లమెంటు సభ్యులు, మీడియా, పౌర సమాజం, మేధావులు, రచయితలు, సాంస్కృతిక రంగ ప్రముఖుల నుంచి నాకు లభిస్తున్న స్పందన చూస్తుంటే నా గెలుపు ఖాయమనిపిస్తోంది" అని ఆయన అన్నారు. తన అభ్యర్థిత్వం ప్రకటించిన ఒక్క రోజులోనే ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు పలువురు స్వతంత్రులు బేషరతుగా మద్దతు తెలిపారని పేర్కొన్నారు.

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పాత్ర గురించి మాట్లాడుతూ, స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల నిర్వహణలో కీలకపాత్ర పోషించే రాజ్యాంగబద్ధమైన స్వయంప్రతిపత్తి గల సంస్థ అని కొనియాడారు. కులం, మతం, వర్గం, లింగం పేరుతో ఏ ఒక్కరినీ ఎన్నికల ప్రక్రియకు దూరం చేసేందుకు వీల్లేదని అన్నారు. ఓటర్ల జాబితాలో కులం, మతం ప్రస్తావన ఉండకపోవడమే దాని నిష్పక్షపాతానికి నిదర్శనమని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం వంటి శుభ సందర్భంలో, తాను గతంలో పనిచేసిన కర్మభూమి అయిన అసోంకు రావడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

# నేను అక్కడి వరకు వెళ్లానంటే కారణం నా టీచర్లే: మంత్రి నారా లోకేశ్

రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి హాజరైన లోకేశ్, రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 175 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులకు పురస్కారాలు అందించి సత్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, తన పాఠశాల రోజులను గుర్తుచేసుకున్నారు. "మిమ్మల్ని చూశాక నాకు నా స్కూల్ రోజులు గుర్తొచ్చాయి. నేను బాగా అల్లరి చేసేవాడిని, మాది రౌడీ బ్యాచ్. అలాంటి నన్ను మంజులా మేడమ్, ప్రిన్సిపల్ రమాదేవి గారు, ఆ తర్వాత పి. నారాయణ గారు, ప్రొఫెసర్ రాజిరెడ్డి గారు తీర్చిదిద్దారు. ఈ నలుగురు గురువుల వల్లే నేను ఈ రోజు విద్యాశాఖ మంత్రిగా మీ ముందు నిలబడగలిగాను" అని భావోద్వేగంగా ప్రసంగించారు.

ప్రభుత్వ విద్య అంటే ఏపీ గురించే మాట్లాడాలి

ప్రభుత్వ విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రభుత్వ విద్య గురించి ఎవరైనా మాట్లాడితే, అది ఆంధ్రప్రదేశ్ గురించే అయి ఉండాలి. ఢిల్లీలో ఏదో మేజిక్ జరుగుతోందని అంటున్నారు. దానికి ఫుల్‌స్టాప్ పెట్టి, అసలైన అద్భుతం ఏపీలో ఉందని చేసి చూపిద్దాం. అందరం కలిసికట్టుగా 'ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' (లీప్)ను విజయవంతం చేద్దాం" అని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్న తన పిలుపునకు ఉపాధ్యాయులు అద్భుతంగా స్పందించారని, కొందరు స్కూటర్‌కు మైక్ కట్టుకుని మరీ ప్రచారం చేశారని ప్రశంసించారు. ప్రభుత్వ బడుల్లో చేరిస్తే 'జీరో ఇన్వెస్ట్‌మెంట్, హై రిటర్న్స్' వస్తాయని ఓ మహిళా టీచర్ చెప్పిన మాటలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా కొన్ని ప్రభుత్వ పాఠశాలల ముందు 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టారంటే, ఆ ఘనత పూర్తిగా ఉపాధ్యాయులదేనని కొనియాడారు.

డీఎస్సీ అంటే చంద్రబాబు.. చంద్రబాబు అంటే డీఎస్సీ

ఉపాధ్యాయ నియామకాల విషయంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని లోకేష్ తెలిపారు. "డీఎస్సీ అంటే చంద్రబాబు గారు.. చంద్రబాబు గారంటే డీఎస్సీ. ఆయన హయాంలోనే అత్యధిక నియామకాలు జరిగాయి. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెట్టారు. డీఎస్సీ ప్రక్రియను ఆపాలని దాదాపు 70 కేసులు వేశారు. అయినా, ఎక్కడా ఆగకుండా ఈ సెప్టెంబర్‌లో 16,347 మంది ఉపాధ్యాయులు తరగతి గదుల్లో అడుగుపెట్టబోతున్నారు" అని ప్రకటించారు.

గత ఐదేళ్ల పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని, ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానించారని లోకేష్ విమర్శించారు. "2019 నుంచి 2024 వరకు ఒక విచిత్రమైన పాలన చూశాం. రోజుకో సంస్కరణ పేరుతో గందరగోళం సృష్టించి, 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడులకు దూరం కావడానికి కారణమయ్యారు. ఉపాధ్యాయులతో వైన్ షాపుల ముందు కాపలా కాయించిన దుస్థితిని చూశాం. జీతాలు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి ఉండేది. అలాంటి కష్టాలన్నింటినీ ఎదుర్కొని నిలబడిన మీ అందరికీ నా ధన్యవాదాలు" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్..?

పతనమయ్యాయి. దీంతోపాటు చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లో ఇదే పరిస్థితి. ఈ నేపథ్యంలోనే టెస్లా భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు ముందుకు సాగుతాయని తాను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అలస్కాలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు ఇందుకు నిదర్శనమని చెప్పారు. ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని.. అమెరికాతో సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు భారత్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

"రష్యాకు భారత్ లాండ్రోమ్యాట్‌లా పనిచేస్తోంది. మీకు తెలుసా.. ఓ వర్గం లబ్ధి పొందేందుకు భారత ప్రజలను పణంగా పెడుతోంది. మనం దానిని అడ్డుకోవాలి. అది ఉక్రెయిన్ వాసులను చంపుతోంది. మనం (అమెరికన్లు) చెల్లింపుదారులుగా ఏం చేయాలో అది చేయాలి" అని ఇటీవల నవారో వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాస్కో, బీజింగ్‌తో భారత్ సంబంధాలు ప్రపంచ స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయంటూ నవారో ఆందోళన వ్యక్తంచేశారు. "అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధినేత అయిన మోదీ ఓ గొప్ప నాయకుడు. కానీ, పుతిన్, జిన్‌పింగ్‌తో ఎందుకు అంటకాగుతున్నారో నాకు అర్థం కావడంలేదు" అని వ్యాఖ్యానించారు.

# ఏపీ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సమావేశం



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 5)

ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కంభం పట్టణంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అధ్యక్షుడు కొత్తపల్లి విజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు రత్నాకర్, జిల్లా అడిషనల్ సెక్రటరీ అన్నెం వెంకటేశ్వర్లు, రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీ ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కోర్టు తీర్పులు కార్మికుల పక్షానే ఉన్నాయని వివరించారు. ఉమాదేవి తీర్పు (2006) దీర్ఘకాలం పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులకు ఒకసారి రెగ్యులరైజేషన్ అవకాశం ఇవ్వాలని స్పష్టం చేశారు. జగ్జిత్ సింగ్ తీర్పు (2016) ఈక్వల్ పే ఫర్ ఈక్వల్ వర్క్ పత్రాన్ని అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం, హైకోర్టు తీర్పులు (2021) విద్యుత్ సంస్థల్లో దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించారని తెలిపారు.

సమావేశ తీర్మానాలు : విద్యుత్ సంస్థల్లో మూడో పార్టీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. కోర్టు తీర్పులు, కార్మిక చట్టాలు అమలు చేసి 25 వేల కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి. ఈక్వల్ పే ఫర్ ఈక్వల్ వర్క్ సూత్రాన్ని తక్షణమే అమలు చేయాలి. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ. రాష్ట్ర పబ్లిసిటీ సెక్రటరీ ఎం ప్రసాద్ ప్రకటిస్తూ 09-09-2025న విజయవాడ ప్రెస్ క్లబ్‌లో జరిగే రాష్ట్ర కమిటీ సమావేశానికి ఈ సమావేశంలో సేకరించిన అభిప్రాయాలను పంపుతామని తెలిపారు.

# ప్రసిద్ధ కవి, ఉపాధ్యాయుడు కరీముల్లాకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 5)**

వినుకొండకు చెందిన ప్రసిద్ధ కవి కరీముల్లాకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ప్రభుత్వం అందజేసింది. శుక్రవారం నర్సరావుపేటలో భువన చంద్ర టౌన్ హాల్లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డిఈవో యల్ చంద్రకళ, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ హెన్రీ క్రిస్టినా, యంపి లావు కృష్ణదేవరాయలు, తదితరులు పాల్గొన్నారు. కరీముల్లా ప్రస్తుతం వినుకొండ మండలంలోని నాగులవరం ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. విద్యార్థులు, ప్రజల దృష్టిలో ఆదర్శ ఉపాధ్యాయునిగా నిలిచారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



# వైసిపి నేతల పై కేసు నమోదు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 5)

రెడ్డి గారి ప్రభుత్వం వస్తే ఒక్కొక్కడికి రాప్ప రప్ప, నేడి మీది రేపు మాది అంటూ రెచ్చగొట్టేలా వైసీపీ నేతలు వ్యవహరించిన తీరుపై పోలీసులు కేసు నమోదు చేశారు. వైయస్సార్ వర్ధంతి సందర్భంగా మండలంలోని పై రెడ్డిపాలెం లో వైసీపీ నేతలు కార్యక్రమ నిర్వహించారు. నియోజవర్గ పార్టీ ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ సహా పార్టీ నేతలు హాజరయ్యారు. అనంతరం గణేష్ విగ్రహం దగ్గర (తరువాయి 4లో...)

# అక్షర యోధుడికి అంతిమ వీడ్కోలు



## అశ్రు నయనాల మధ్య అంతిమ యాత్ర
## వలి సాహెబ్‌కు ఘన నివాళులర్పించిన టిడిపి ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు
## కడసారి కన్నీటి వీడ్కోలు పలికేందుకు
## భారీగా తరలి వచ్చిన నాయకులు, అభిమానులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)

**పత్రికారంగంలో ప్రజల సమస్యల పై అలుపెరగక అక్షరాలు పొందుపరచి పోరాడిన అక్షర యోధుడు డాక్టర్ వలి సాహెబ్‌కు ప్రజలు ఘనమైన వీడ్కోలు పలికారు. ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరితో చిన్న, పెద్ద తేడా లేకుండా కలిసి పోతూ ఆపద అంటు తనవద్దకు వచ్చిన వారికి అండగా నిలిచి ముందుండి సమస్యలు తీర్చే మనిషి పేదల సమస్యలు పరిష్కరించటంలో ముందుండి నడిపించే ఉద్యమాల వీరుడు నేడు లేడని తోటి పాత్రికేయ మిత్రులు జీర్ణించుకోలేకపోతున్నారు.**

### పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులు, నాయకులు

యర్రగొండపాలెం గ్రామీణ వైద్యుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, యర్రగొండపాలెం నియోజకవర్గ సీనియర్ పాత్రికేయులు (ప్రజాశక్తి) డాక్టర్ షేక్ వలి సాహెబ్ (50) గుండె పోటుతో హఠాత్తుగా మృతి చెందటం ఒక్కసారిగా పట్టణ ప్రజలను కలిచివేసింది. ఆయన మరణ వార్త తెలియటంతో జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, టీడీపీ, వైసీపీ, జనసేన, ఎమ్మార్పీఎస్, బీఎస్పీ, సీపీఐ, సిపిఎం, పలువురు రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాలు, మహిళ సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, ఏపీడబ్ల్యూజె, ఏపీడబ్ల్యూజెఎఫ్ జిల్లా యూనియన్ నాయకులు, ప్రజాశక్తి పత్రిక మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాద్, బ్యూరో చీఫ్ ఎస్ వి బ్రహ్మం, ఇత పాత్రికేయులు, సిబ్బంది, నియోజకవర్గంలోని వివిధ పత్రికా విలేకరులు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పాలపర్తి విజేష్ రాజ్, పలువురు ప్రముఖులు వలి సాహెబ్ పార్థీవదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మంచి మిత్రుడిను కోల్పోయామని, ఆయన లేని లోటు కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు, పేద ప్రజలకు తీర్చలేనిదని అన్నారు. పార్థివదేహాన్ని చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరు ఆయన చేసిన మంచిని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. దళిత, బడుగు, బలహీన వర్గాలకు వలి సాహెబ్ ఒక భరోసాగా నిలిచారన్నారు. దీంతో శుక్రవారం పట్టణంలో వేలాది మంది ప్రజలు అయనకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికేందుకు భారీ ఎత్తున తరలివచ్చారు. అనంతరం అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి. (తరువాయి 4లో...)



# రైతు ద్రోహి టిడిపి

- కావాలని ఎరువుల కృత్రిమ కొరత
- ఏడు లక్షల మెట్రిక్ టన్నులు వద్దంటూ కేంద్రానికి లేఖ
- మెడికల్ కాలేజీ లను ప్రైవేటుకు అప్పగించేందుకు కుట్ర
- ప్రభుత్వ రంగంలోని మెడికల్ కళాశాలలను నిర్వహించాలి
- ఆరోగ్యశ్రీ కి తూట్లు పొడుస్తున్న కూటమి ప్రభుత్వం
- ప్రతి పేదవాడికి ఉచితంగా విద్య వైద్యం అందాలి
- వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

రాష్ట్రంలో కృత్రిమంగా ఎరువుల కొరతను సృష్టించి టిడిపి ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి తీవ్ర ద్రోహం చేస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ధ్వజ మెత్తారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది రాష్ట్రంలో 39.5 మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తే, ఈ ఏడాది కేవలం 32 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరిపోతాయని కేంద్రానికి సిఫార్సు చేస్తూ లేఖ రాసింది ఈ కూటమి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 7 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు కొరత పడుతున్నాయని, దీంతో రైతాంగం ఎరువులు అందక నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ మార్కెట్లో అత్యధిక ధరలు చెల్లించి ఎరువులను వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. అసలే పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, పెట్టుబడి సాయం అందక, పెరిగిన ఎరువుల ధరలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు అవసరమైన ఎరువులను అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 10 మెడికల్ కళాశాలలను ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో నడిపేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించిందని, ఇది రాష్ట్రంలోని పేద విద్యార్థులకు, ప్రజలకు తీరని ద్రోహం చేస్తుందని పేర్కొన్నారు. ఈపాటికి ప్రభుత్వ వైద్యశాలలు మూతపడే పరిస్థితి నెలకొందని, పేద విద్యార్థులు మెడికల్ కళాశాలలో పెంచిన ఫీజులు కట్టలేక వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొంటుందని పేర్కొన్నారు. (తరువాయి 4లో...)

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ

# సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులే

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)

సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులేనని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో జిల్లా విద్యాధికారి ఏ కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి గురుపూజోత్సవములో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇతర అతిథులుగా పాల్గొన్న సంతనూతలపాడు ఎమ్మెల్యే .బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిఆర్ఓ బి.చిన ఓబులేసులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జాయింట్ 4



# సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ అసమానతల్ని విద్యతోనే రూపుమాపగలం

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టంబర్ 5)

సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ అసమానతలన్ని విద్యతోనే రూపుమాపగలమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గురుపూజోత్సవం విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో జరిగింది. జ్యోతి వెలిగించి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని కలెక్టర్ ప్రారంభించారు. 33 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పురస్కారాలతో పాటు సన్మానం చేశారు. ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరిస్తూ వివిధ పాఠశాలల విద్యార్థినీలు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆలరించాయి. సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయన్నారు. నైపుణ్యం, విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉండడంతోనే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. విద్య జీవన స్థాయిని మార్చేస్తుందన్నారు. వివిధ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలతో విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. సమాజంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. (తరువాయి 4లో...)



## రైతు ద్రోహి టిడిపి





అలాగే ఆరోగ్యశ్రీ స్థానంలో ఇన్సూరెన్స్ కట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని ఆయన తప్పు పట్టారు. ఈపాటికి రాష్ట్రంలో . దాదాపు మూడు కోట్ల రూపాయల ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయని, వాటికి చెల్లిం చాల్సిన డబ్బు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని పేర్కొన్నారు ఆరోగ్యశ్రీ బకాయిలు లాగే, ఇన్సూరెన్స్ కంపెనీలకు కూడా డబ్బు చెల్లించకపోతే రాష్ట్రంలోని పేదలు వైద్యానికి దూరమయ్యే పరిస్థితి నెలకొంటుంది అన్నారు. రాష్ట్రంలో పేదలను ప్రభుత్వ రంగ విద్యకు, వైద్యానికి దూరం చేసే కుట్ర జరుగుతుందని ఈ సందర్భంగా విమర్శించారు. ఇంకా పలు సమస్యలపై ఈనెల 9వ తేదీన ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి, ఆర్డీవోలకు వినతి పత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు జిల్లాలోని పేదలు, వైసిపి నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణమూర్తి జయంతి పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లాలోని ఉపాధ్యాయులకు సన్మానాలు నిర్వహించి ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వైసిపి ఒంగోలు నియోజక వర్గం ఇన్చార్జ్ చుండూరి రవి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి నేతల పై కేసు నమోదు

ఊరేగింపుగా బయలుదేరిన వైసీపీ నేతలు రెచ్చగొట్టేలా రికార్డులు పట్టుకొని రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒక్కొక్కడికి రప్ప రప్ప నేడు మీది రేపు మాది అంటూ నినాదాలు కూడా చేశారు. చిన్నారుల చేత కూడా రికార్డులను చేత పట్టించారు. వైసీపీ నేతల వ్యవహార శైలిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ నేతలు వ్యవహరించారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ చేపట్టిన పోలీసులు ఏడుగురు వైసీపీ నేతలపై కేసు నమోదు చేశారు. వైసీపీ కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, సిరిగిరి రామకృష్ణారెడ్డి, కదిరి సుధాకర్, కదిరి రవి, కర్ణ మస్తాన్, దారా చిన్నరామయ్యల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనుక్ తెలిపారు.

# అక్షర యోధుడికి అంతిమ వీడ్కోలు








డాక్టర్ వలీసాహెబ్ అంత్యక్రియల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సిపిఎం నాయ కులు కంకణాల ఆంజనేయులు, బి రఘురామ్, డికెఎం రఫి, గుమ్మా బాలనాగయ్య, ఎపి రైతు సంఘం నాయకులు గాలి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ఒంగోలు ఎడిషన్ జనరల్ మేనేజర్ ఎంఎల్వి ప్రసాదరావు, ఒంగోలు బ్యూరో ఇన్చార్జి ఎస్వి బ్రహ్మం, జిల్లా సర్క్యులేషన్ ఇన్చార్జి ఎ బ్రహ్మయ్య, ప్రజాశక్తి మార్కాపురం డివిజన్ కో ఆర్డినేటర్ అల్లు వీరారెడ్డి, ప్రజాశక్తి విలేకరులు వెన్నా శ్రీనివాసరెడ్డి (మార్కాపురం), నర్రా వెంకటేశ్వరరెడ్డి (పొదిలి), పిల్లి బాలనరసయ్య (కొనకనమిట్ల), కంభాలపల్లి చంద్రశేఖరరెడ్డి (పెద్దదోర్నాల), తదితరులు పాల్గొని వలీసాహెబ్ మృతదేహం వద్ద ఘన నివాళులు అర్పించారు. వలీ సాహెబ్ కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు నూకని వెంకటరమణ, షణ్ముఖ వెలుగు పత్రిక ఎడిటర్, ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఓబులశెట్టి రాధాకృష్ణ, మార్కాపురం డివిజన్ ఇన్ఛార్జి ఎంఎన్ రెడ్డిలతో పాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీల నేతలు వలీసాహెబ్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. వలిసాహెబ్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. యజ్ఞోపవీతం మాస పత్రిక సంపాదకులు, సీనియర్ పాత్రికేయులు ఓరుగంటి మల్లిక్ ప్రజాశక్తి విలేకరి వలీసాహెబ్ మృతికి సంతాపాన్ని ప్రకటించారు. వలిసాహెబ్తో ఉన్న పరిచయాలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ నెమరువేసుకున్నారు.

# సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ అసమానతల్ని విద్యతోనే రూపుమాపగలం











ఉపాధ్యాయ వృత్తి నుంచి భారత రాష్ట్రపతిగా ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగం అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాణ సభలోనూ ఉపాధ్యాయుడైన రాధాకృష్ణన్ రాష్ట్రపతి హోదాలో ఉండి ఆమోదించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన స్ఫూర్తితో నేటి ఉపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు. నిరంతరం నేర్చుకునే ఉపాధ్యాయులే విద్యార్థుల జీవితాలను చక్కగా తీర్చిదిద్దగలరని అభివర్ణించారు. ఉపాధ్యాయుల సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రుల కంటే అహర్నిశలు కృషి చేసే వ్యక్తులే ఉపాధ్యాయులన్నారు. అలాంటి విద్యారంగానికి విలువ తెచ్చిన గొప్ప వ్యక్తిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాష్ట్రపతిగా ఎదిగిన అలాంటి గొప్ప ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ తెలుగు జాతి వాడని వివరించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని చూసి వారి భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థుల కొరకు విభిన్న పాత్రలతో చివరి బెంచీలో ఉన్న వారిని సైతం ప్రయోజకులనుగా చేయగల సత్తా ఉపాధ్యాయులకే ఉందన్నారు. నా తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయులు కావడంతో ఐపీఎస్ అధికారిగా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం లభించిందని తన జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ఎంపీ ల్యాడ్స్ నుండి ఒక్కొక్క పాఠశాలకు రూ.10 లక్షలు వెచ్చించి, పది పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మండలంలో ఒక్కొక్కటి ఉండేలా నిర్మిస్తామని ఎంపీ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా మరిన్ని విషయాలు విద్యార్థులు తెలుసుకునేలా అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నవ సమాజాన్ని నిర్మించే నిర్మాణకులు ఉపాధ్యాయులేనని శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత తెలిపారు. దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన సంఘసంస్కర్తలైన మహనీయులను తీర్చిదిద్దిన వారు ఉపాధ్యాయులేనన్నారు. ఆంగ్ల విద్యతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆ దిశగా విద్యాబోధన చేయాలన్నారు. అమ్మకు వందనం అంటూ విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. పాఠశాలలను తమ సొంత ఇల్లుగా భావించి విద్యార్థులను తీర్చిదిద్దే దేవాలయాలుగా మారుస్తున్నది ఉపాధ్యయులేనన్నారు. పిల్లలకు విద్యాబుద్ధులతో పాటు ప్రయోజకులను చేసే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులదేనని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. వినూత్నమైన ఆలోచనలతో విద్యాబుద్ధులు అందించి దేశానికి సంపదను కూర్చేది ఉపాధ్యాయులేనన్నారు. రాష్ట్రపతిగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చారని, నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయుడన్నారు. దేశ భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. చిన్నపిల్లలకు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, సామాజిక స్పృహ వంటి అంశాలపై అవగాహన కల్పించి మంచి పౌరులనుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. గురువును మించిన దైవం ఎవరు లేరని ఏపీ చేనేత కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సజ్జ హేమలత అన్నారు. సమాజాన్ని సత్సమాజంగా మార్చేది, మట్టిగా ఉన్న చిన్నారులను పాత్రలుగా తయారుచేసి దేశానికి అందిస్తున్నది ఉపాధ్యాయులేనన్నారు. విద్యార్థులకు రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం స్ఫూర్తిని నింపే గొప్ప వ్యక్తులని వివరించారు. అనాగరికత నుంచి మనిషిని నాగరికనుగా మార్చే గొప్ప యోధులు ఉపాధ్యాయులేనని బుడా చైర్మన్ సలగాల రాజశేఖర్ బాబు చెప్పారు. ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచిలన్నారు. విద్యార్థులను తెచ్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అలాంటి వారిని గౌరవించుకోవడం గొప్ప భాగ్యంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో పురుషోత్తం, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, ఆర్డిఓ పి గ్లోరియా, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి దిశా నిర్దేశం చేసేది గురువులే



కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన భావిపౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయునిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పని చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజ గతిని మార్చేందుకు విద్యే సరైన ఆయుధమన్నారు. గొప్ప మేధావిగా అంబేద్కర్ ఎదగడంలోనూ, గొప్ప పోరాట యోధునిగా అలెగ్జాండర్ నిలవడంలోనూ వారి గురువుల పాత్ర ఎంతో ఉందన్నారు. తన తండ్రి బి.ఎన్. దానం కూడా లెక్చరర్ గా పనిచేశారని ఆయన చెప్పారు. మేయర్ మాట్లాడుతూ విద్యార్థులకు గురువు మాటే వేదవాక్కు అని అన్నారు. ప్రస్తుతం రాజకీయాలలో ఉన్నప్పటికీ ఉపాధ్యాయ వృత్తి నుంచే తాను వచ్చానని, తనలో స్ఫూర్తి నింపేలా ఇప్పటికీ తన చాంబరులో సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో ఉందన్నారు. విద్యార్థులకు మంచి భోజనము, పుస్తకాలు, యూనిఫారంలను ప్రభుత్వం అందిస్తున్నదని, మంచి బోధనపై ఉపాధ్యాయులు కూడా మరింత దృష్టి సారించాలని ఆమె సూచించారు. దామచర్ల సత్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వికాసం వెనుక గురువు ఉంటారని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పాఠశాలల అభివృద్ధిలో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. బడ్జెట్లో రూ.30 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని చెప్పారు. డిఆర్ఓ మాట్లాడుతూ నవోదయ పాఠశాలలో తాను కూడా ఉపాధ్యాయునిగా పనిచేశానని చెప్పారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ఉన్నతి ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుందన్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న గురువులను గౌరవించుకోవడం ఎంతో సంతోషకరం అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన 53 మంది









ఉపాధ్యాయులను అతిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## అమెరికా టారిఫ్‌ల పెంపుకు వ్యతిరేకంగా

# నేడు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)

అమెరికా టారిఫ్ పెంపుకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 6న ప్రదర్శనలు, నిరసనలకు వామపక్షాల ఆధ్వర్యంలో పిలుపునిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతీయ సరుకుల దిగుమతులపై సుంకాన్ని 50శాతానికి పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో మన ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఆక్వా, టెక్స్టైల్స్, గార్మెంట్స్ వంటి ఉత్పత్తుల ధరలు ఘోరంగా పడిపోయాయన్నారు. దేశ సముద్ర ఉత్పత్తుల్లో 40శాతం ఎగుమతులు ఆంధ్రప్రదేశ్ నుండి అవుతున్నాయన్నారు. ఏటా సుమారు 2 వేల కోట్ల డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి మన రాష్ట్రం నుండి రొయ్యల ధరలు ఘోరంగా పడిపోవడంతో సముద్ర తీర ప్రాంతాల్లోని రొయ్యలు, చేపల రైతులు తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్నారు. అలాగే గార్మెంట్స్, టెక్స్టైల్స్ రంగాల్లో అనకాపల్లి, శ్రీసత్యసాయి, గుంటూరు, పల్నాడు వంటి జిల్లాల్లోని ఫ్యాక్టరీలు, స్పిన్నింగ్ మిల్లుల్లో పని చేస్తున్న వేలాది మంది కార్మికుల ఉపాధికి ఎసరు వస్తోందన్నారు. ఇందులో అత్యధికులు మహిళా శ్రామికులు కావడం గమనార్హం. మన ఎగుమతులపై సుంకం పెంచి మరోవైపు అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తుల్ని పన్నులు లేకుండా దిగుమతి చేసుకోవాలని, రష్యా నుండి ఆయిల్ కొనుగోలు ఆపాలని షరతులు పెడుతున్నదన్నారు.



అమెరికా వీసాలకు నిబంధనలు కఠినతరం చేయడం, కాలపరిమితిని తగ్గించడం, జరిమానాలు విధించడం వంటి కారణాలతో ఎన్నో ఆశలతో ఉన్నత విద్యనభ్యసించిన విద్యార్థుల కలలు పేకమేడల్లా కూలిపోతున్నాయి. ఇప్పటికే అమెరికా వెళ్లినవారి పరిస్థితి కూడా ఆగమ్యగోచరంగా ఉందన్నారు. ఇన్ని విధాలుగా ట్రంప్ సర్కారు భారత ప్రయోజనాల్ని, సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నా కేంద్రంలోని మోడీ సర్కారు కిమ్మనకపోవడం గర్హనీయం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు టిడిపి కూటమి కూడా ఏమాత్రం ప్రయత్నించకపోవడం సరికాదన్నారు. ట్రంప్ సహా అమెరికా పెత్తందార్లు మనదేశాన్ని అవమానపరుస్తూ ప్రకటనలు చేస్తున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం, ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలి

### పోలు శ్రీనివాసరెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5)

విద్యార్థి దశ నుంచే సేవా గుణాన్ని అలవాటు చేసుకోవాలని వివేకానంద విద్యాసంస్థల గౌరవ సలహాదారుడు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పోలు శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం పొదిలి శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాల వేసి అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో ముందుకు రావాలని ప్రిన్సిపాల్ భవనం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ కుమార్, ఇంచార్జ్ మహేష్, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువులు సమాజానికి దిశా నిర్దేశకులు

### వి.హెచ్.ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వెన్న హనుమారెడ్డి
### ఘనంగా విహెచ్ఆర్ విద్యా సంస్థలలోని ఇందిరా ఇంజనీరింగ్, చైతన్య ఫార్మసీ, నర్సింగ్ కళాశాలలో గురుపూజోత్సవం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)

విద్యార్థులను ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత గురువులపై ఉంటుందని వి.హెచ్.ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వెన్న హనుమారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇందిరా ఇంజనీరింగ్, చైతన్య ఫార్మసీ, నర్సింగ్ కళాశాలలో జరిగిన గురుపూజోత్సవములో ముఖ్య అతిథిగా చైర్మన్ హనుమారెడ్డి పాల్గొన్నారు. అధ్యాపకులతో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి వారు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విలువలు కలిగిన భావిపౌరులను తయారు చేసేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయునిగా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా పని చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఏటా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. సమాజ గతిని మార్చేందుకు విద్యే సరైన ఆయుధమన్నారు. నేను ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 17ఏళ్లు పని చేశానని, కానీ కొన్ని వ్యాపారాలలో బిజీగా ఉండటంతో ఉద్యోగానికి రాజీనామా చేయడం జరిగిందన్నారు. మంచి బోధనపై ఉపాధ్యాయులు కూడా మరింత దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ బాబు, వివిధ గ్రూపుల హెచ్ఓడిలు, అధ్యాపకులు, కళాశాలల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే చంద్రబాబు నాయుడు లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 5)



కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కూడా దేశానికి పట్టుకొమ్మలు అయినా గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు మరియు మౌలిక వసతులు ఏర్పాటుకు భారీ ఎత్తున నిధులు కేటాయించినా ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ది మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని యాగంటి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గత సంవత్సరం ఆగస్టు మాసంలో 1452 కోట్లు 15 ఆర్థిక సంఘం నిధులు కేటాయించడం జరిగిందని అలాగే 2024 -2025 సంబంధించి 15 వ ఆర్థిక సంఘం నిధులు 1120 కోట్లు రూపాయలు గ్రామ పంచాయతీలకు మరియు మండల, జిల్లా పరిషత్తులకు కేటాయించడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో మంచి సౌకర్యాలు కల్పించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కూడా గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తూ నిధులు పక్కదారి పట్టకుండా చూస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వెల్లడించారు. గతంలో వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 5,500 కోట్లు పక్కదారి పట్టించి గ్రామ అభివృద్ధిని కుంటూ పడేలా చేసింది అని యాగంటి మల్లికార్జున రావు వైసీపీ పార్టీ పైన విమర్శలు గుప్పించారు.జగన్ రెడ్డి ఒంటినిండా విద్వేషమే.నరనరాన విషమే అణువణువూ అహంకారమే.రైతులకు యూరియా దొరకడం లేదని విషప్రచారం చేస్తున్నారు. ఆస్తి కోసం సోదరిని దూరం పెట్టిన వ్యక్తి.ఆడబిడ్డలకు రక్షణ లేదంటున్నారు.అవినీతి మీడియాలో దుష్ప్రచారం చేసి ఆనందించే వ్యక్తిత్వం జగన్‌రెడ్డి అని వెల్లడించారు. తన వైసీపీ పాలనలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం రెండోస్థానంలో ఎందుకు నిలిచిందో చెప్పాలి. ప్రజలే తనను ప్రతిపక్ష నేత చేయలేదన్న నిజం గ్రహించలేని స్థితిలో జగన్మోహన్ రెడ్డి ఉన్నారని నారా చంద్రబాబు నాయుడు వల్ల వచ్చిన జలాలకు ఎలా హారతులిచ్చారో జగన్ రెడ్డి చెప్పాలి అని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయ్యింది. అని కూటమి ప్రభుత్వ సుపరిపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు అని స్థానిక ఎన్నికల్లో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు అని యాగంటి మల్లికార్జున రావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చంద్రబాబు పాలన తెలుగు రాష్ట్రాలకు స్వర్ణయుగం.15 ఏళ్ల ముఖ్యమంత్రి కాలంలో అనేక సంక్షోభాలను పరిష్కరించిన నేత చంద్రబాబు అని వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్ర సీఎంగా హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టారు.నాడు చంద్రబాబు రూపొందించిన విజన్ 2020 కలను సాకారం చేసి చూపించారు.

### దేశంలో నదుల అనుసంధానానికి ఆద్యుడు సీఎం చంద్రబాబు

గోదావరి జలాలను కృష్ణకు తీసుకొచ్చి కరవు రహిత ఏపీకి శ్రీకారం చుట్టారు అని విద్యుత్, ఆర్థిక సంస్కరణలతో ఏపీ అభివృద్ధికి బాటలు వేశారు.ప్రతి కుటుంబం నుంచి ఐటీ ఉద్యోగి కోసం నాడు యువత భవిష్యత్‌కు బాటలు వేశారు అని ప్రతి కుటుంబం నుంచి ఓ పారిశ్రామికవేత్త లక్ష్యంతో నేడు కృషి చేస్తున్నారు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అని వెల్లడించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 5)


గిద్దలూరు నగర పంచాయతీలోని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విశ్వభారతి హై స్కూల్ ల్లో రామిరెడ్డి అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను మెమొంటోతో, దుశ్శాలువతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరు హిందీ ఉపాధ్యాయులుగా కొమరోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీనగరంలో పనిచేస్తున్నారు. వీరు తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నారు. అంతేకాకుండా అత్యాధునిక బోధనా పద్ధతులను ఉపయోగిస్తూ విద్యార్థులకు పాఠాలు సులువుగా అర్థమయ్యే విధంగా బోధిస్తున్నారు. హిందీ విషయపరంగా ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగా, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పని చేయుచున్నారు. వీరు చేసిన విశిష్ట సేవలను గుర్తించి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వారు ఈ పురస్కారాన్ని ప్రధానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, గంజి వీరయ్య, స్వరూపారెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, రంగస్వామిరెడ్డి, జయరావు, ఓబులేసు, శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ సేవాసమితి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 5)

కనిగిరి మున్సిపాలిటీలోని కనకపట్నం వద్ద గల పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతి గృహం నందు మదర్ థెరిస్సా వర్ధంతి కార్యక్రమాన్ని మదర్ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా తన జీవితకాలమంతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే కాలం చెల్లించారని మదర్ థెరిస్సా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి సేవలందించారని నిరుపేద విద్యార్థుల కోసం పలు సేవా సంస్థల ద్వారా అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థుల యొక్క జీవితంలో పెను మార్పులు వచ్చే విధంగా సేవలందించారని పారిశుద్ధ కార్మికుల పట్ల అయితేనేమి నిరుపేద కుటుంబ పట్ల అనేక సేవలందించి సేవా మూర్తిగా పేరుగాంచారని థెరిస్సా సేవలను ప్రపంచంలోని అనేక దేశాలు గుర్తించి థెరిస్సాకు అనేక రకాల అవార్డుల తో గౌరవించారని థెరిస్సా టీచరుగా, ప్రిన్సిపాల్‌గా, వైద్యరాలిగా, సేవా మూర్తిగా ప్రపంచంలోని అనేక దేశాల్లో గుర్తింపు పొందిన మాతృమూర్తి అని కొనియాడారు. చదువు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫాదర్ హృదయ రాజ్ మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా ఎదుటి వారికి సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు సాగాలని వారు కోరినారు తొలుత మదర్ థెరిస్సా చిత్రపటానికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతిగృహం అధ్యాపక బృందం మరియు మదర్ సేవ సమితి సభ్యుల తో కలిసి పూలమాలేసి నివాళు లర్పించారు అనంతరం వసతి గృహంలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు మదర్ సేవ సమితి సభ్యుల సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసినారు సదురు ప్రాంగణంలో మొక్కలు నాటినారు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా సేవా సమితి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మదర్ సేవాసమితి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఎన్ రసూల్, పసుపులేటి అరుణోధర్, కనిగిరి మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్ గూడూరి అబ్రహం లింకన్, ఆర్ఎంపి డాక్టర్ పచ్చవ వెంకట చంద్రశేఖర్, కనిగిరి నియోజకవర్గ బీసీ సంఘ ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయరామరాజు, కనిగిరి బీసీ సంఘ అధ్యక్షులు ఏఎంసి మాజీ డైరెక్టర్ బొట్టు శీను, పల్లా మాలకొండయ్య, ఎల్ఐసి చెరుకూరి వెంకటనారాయణ, నవకుమార్, ఆర్యవైశ్య నాయకులు నాదెళ్ల నరసింహారావు, ఆర్టీసీ రిటైర్ ఉద్యోగి షేక్ గౌస్ బాషా, నూర్ భాష సంఘ నాయకులు బాజీ, ఏఐటియుసి నాయకులు షేక్ అబ్దుల్ సమద్ ,మహిళా సంఘ నాయకురాలు షేక్ నాగుర్‌బీ, పరిశుద్ధ ఫాతిమా మాత బాలుర వసతి గృహ అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





## గొడవ చేసి చంపుతామని బెదిరించారు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)

ఫిర్యాది మునీశ్వర్‌తో పాటు 20 మంది సర్వే వర్క్ పనిచేస్తున్నట్లు, ఈ నెల 4న ఫిర్యాదుతో పాటు ఆరు మందితో కరేడు గ్రామంలో ఓరుగంటమ్మ గుడి ప్రాంతంలో ఇండో సోలార్ కంపెనీ తరఫున సర్వే చేస్తుండగా కరేడు గ్రామానికి చెందిన 20 మంది వ్యక్తులు ఫిర్యాది వారి దగ్గరకు వచ్చి గొడవ చేసి చంపుతామని బెదిరించినట్లు, వారి యొక్క ఫోన్లు బలవంతంగా లాక్కుని, సెల్ ఫోన్లు చెక్ చేసి ఫోటోలు, వీడియోలు లేకపోయేసరికి సెల్ ఫోన్లు ఇచ్చినట్లు, అంతట ఫిర్యాది తగు చర్యల తీసుకొనుట కొరకు రిపోర్టు ఇవ్వగా సదరు రిపోర్టు పై ఉలవపాడు పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వినాయకుని వద్ద శ్రీకృష్ణ యాదవ్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పూజలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)**

గణేష్ నవరాత్రుల్లో భాగంగా కుట్టు బోయిన పాలెంలోని కుట్టు బోయిన ఖాళీ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలాపూర్ గణనాథుడిని శ్రీ కృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. బాలాపూర్ గణనాథుడిని ఆశీస్సులతో కుటుంబ సభ్యులు, అలాగే ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుట్టు బోయిన కోటి యాదవ్, తుమ్మకూరి హనుమంతరావు, దొర యాదవ్, కుట్టు బోయిన వెంకటసుబ్బయ్య యాదవ్, చిన్ని, కుట్టు బోయిన అజయ్ యాదవ్, ఒంటెలు సాయి కృష్ణ యాదవ్, కుట్టు పోయిన వంశీ యాదవ్, కుట్టుబోయిన శీను యాదవ్,కుట్టు బోయిన బలరాం యాదవ్, గుమ్మడి అభినయ్ యాదవ్ గుమ్మడి వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొని దర్శించుకున్నారు.

## వినాయక పూజలో పాల్గొన్న ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 5)**

యర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డులో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్



బాబు. అనంతరం కమిటీ సభ్యులు ఎరిక్షన్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ షేక్ వలి సాహెబ్ అంతిమయాత్రలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు షేక్ సైదా





**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టంబర్ 5)**

యర్రగొండపాలెం పట్టణ వాసులు, ప్రజాశక్తి సీనియర్ విలేకరి డాక్టర్ షేక్ వలి సాహెబ్ అంతిమ యాత్రలో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ సైదా పాల్గొని ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ అంతిమయాత్రలో ఆయనతో పాటు యర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలపర్తి విజేష్ రాజ్, కేకేసీ రాష్ట్ర చైర్మన్, దర్శి నియోజకవర్గ కోఆర్డినేటర్ కైపు వెంకట కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మెడబలిమి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరిగినేని వెంకట నరసయ్య, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి దుగ్గెంపూడి బాలకృష్ణ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ వలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రెహానా భాను తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ షేక్ వలి సాహెబ్ కి కన్నీటి వీడ్కోలు

### పత్రికా రంగంలో ఆయన చేసిన కృషి మరువలేనిది ఎరిక్షన్ బాబు

### కామ్రేడ్ షేక్ వలి సాహెబ్ పేద ప్రజల ఆపద్బాంధవుడు వినయ్ మాదిగ




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 5)**

ప్రజల మనిషి పేదల సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉండి నడిపించే ఉద్యమాల వీరుడు, యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకుడు, గ్రామీణ వైద్యుల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, యర్రగొండపాలెం నియోజకవర్గ సీనియర్ పాత్రికేయులు (ప్రజాశక్తి) డాక్టర్ షేక్ వలి సాహెబ్ (50) గుండె పోటుతో హఠాత్తుగా మృతి చెందాడు. ఆయన మరణ వార్త తెలియటంతో జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, టీడీపీ, వైసీపీ, జనసేన, ఎమ్మార్పీఎస్, బీఎస్పీ, సీపీఐ, సిపిఎం, కాంగ్రెస్ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాలు, మహిళ సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు, ఏపీడబ్ల్యూజె, ఏపీడబ్ల్యూజెఎఫ్ జిల్లా యూనియన్ నాయకులు, నియోజకవర్గంలోని పత్రిక విలేకరులు, ఆయన అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ మాదిగ, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పాలపర్తి విజేష్ రాజ్, పలువురు ప్రముఖులు వలి సాహెబ్ పార్థివదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మంచి మిత్రుడిను కోల్పోయామని, ఆయన లేని లోటు కుటుంబ సభ్యులకు, మీడియా మిత్రులకు, పేద ప్రజలకు తీర్చలేనిదన్నారు. పార్థివదేహాన్ని చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరు ఆయన చేసిన మంచిని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ మాదిగ మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాలకు వలి సాహెబ్ ఒక భరోసాగా నిలిచారన్నారు. దీంతో శుక్రవారం పట్టణంలో వేలాది మంది ప్రజలు అయనకు కడసారి కన్నీటి వీడ్కోలు పలికేందుకు భారీ ఎత్తున తరలివచ్చారు. అనంతరం అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తయ్యాయి.






# పేదల వైద్యంలో సంజీవని అందరికీ ఆరోగ్య బీమా

### చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

### దేశానికే ఆదర్శం కానున్న ఏపీ క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్

### రైతుల ముసుగులో యూరియా పై జగన్, వైసీపీ దుర్మార్గపు ఫేక్ ప్రచారం



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టంబర్ 5)**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకుని వస్తున్న యూనివర్సల్ హెల్త్ పాలసీ పేదల పాలిట సంజీవని కానుందని, చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. డబ్బు లేక చికిత్సలు అందుకోలని పరిస్థితుల్లో ఇకపై ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఇకపై ఉండవి, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశ పెడుతున్న క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ దేశానికే ఆదర్శంగా అవుతుందన్నారు. సుమారు 1.63కోట్ల కుటుంబాలు, 5కోట్లమంది ప్రజలకు ప్రయోజనం అందించనున్న అందరికీ ఆరోగ్య బీమా 100శాతం గేమ్ ఛేంజర్ అవుతుందన్నారు. రూ.25 లక్షల వరకు పరిమితి ఉండడం వల్ల ఇకపై ఖరీదైన వైద్య సేవలకు కూడా ఎవరు భయపడాల్సిన పరిస్థితి ఉండదన్నారు. శుక్రవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. చిన్న జ్వరం నుంచి గుండె ఆపరేషన్లు, డయాలసిస్, కేన్సర్ చికిత్సల వరకు నూతన విధానంలో విస్తృత కవరేజీ అందిస్తారని, ఓ కుటుంబానికి అవసరమయ్యే దాదాపు అన్ని రకాల వైద్యలు ఇకపై ఉచితంగా లభిస్తాయని తెలిపారు. రాష్ట్రం మొత్తం దాదాపు 2,493నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 3,257పైగా వైద్య సేవలు రూపాయి ఖర్చు పెట్టకుండానే అందుతాయన్నారు. ఆస్పత్రుల్లో చేరిన 6 గంటల్లోనే క్యాష్‌లెస్‌కు అనుమతులు ఇవ్వడంతో జాప్యం లేకుండా సేవల అందుబాటులోకి రానున్నాయని అన్నారు. వైద్య ఖర్చుల భారం మోయలేక అప్పులపాలవుతున్న ఎన్నో కుటుంబాలకు ఈ పథకం అతిపెద్ద ఊరటనిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు కూటమి తరపున చెప్పి నవే కాక కొత్త పథకాలను కూడా ప్రభుత్వం అందిస్తోందనడా నికి ఇదే నిదర్శనమని చెప్పారు. అధికారంలోకి వచ్చింది మొదలు ఇంత మంచి పనులు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై బురదజల్లడమే జగన్, వైకాపా పనిగా పెట్టుకోవడం దుర్మార్గమని మండి పడ్డారు. ఇకనైనా తీరు మార్చుకోవాలని హితవు పలికారు. రైతుల ముసుగులో యూరిపై వారు చేస్తున్న ఫేక్ ప్రచారాల్ని ఎవరు నమ్మడం లేదన్న జీవీ అవసరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని, కేంద్రం కూడా సహకరిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం అదనంగా 53వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసిందని. ఆ నిల్వలు రైతులకు చేరేలోపు రాజకీయ లబ్ది కోసం జగన్, వైకాపా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## దేశ భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులే పార్కు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం డివిజన్ ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 5)**

పార్క్ ఫ్రెండ్స్ మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు చెన్నకేశవ నగర్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులైన పిన్నిక ప్రసాద్, మద్దు వీరయ్య, సత్యనారాయణలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించేది ఉపాధ్యాయులే అని తెలిపారు. ఉపాధ్యాయులు నేర్పించిన విద్యాబుద్ధులతోనే విద్యార్థులు గొప్పవారిలా రూపు దిద్దుకుంటారని పేర్కొన్నారు. మన అభివృద్ధికి తోడ్పడిన గురువులను గౌరవంగా చూడాలని నేటితరం విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం హౌసింగ్ డీఈ సురేష్, నేషనల్ హైవే అథారిటీ మల్లికార్జున్‌రెడ్డి, మురళి, ప్రముఖ న్యాయవాది గెల్లి చౌడేశ్వరరావు, కౌన్సిలర్ కొత్త కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి డిపో జనరల్ బాడీ సమావేశం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5)**


పొదిలి డిపో జనరల్ బాడీ సమావేశం పొదిలి డిపో అధ్యక్షుడు ఎండీ ఏ బాజీ అధ్యక్షతన డిపో సెక్రటరీ ఓబులేసు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జోనల్ అధ్యక్షులు వాకా రమేష్ హాజరయ్యారు. ఈ సమావేశములో జోనల్ జాయింట్ సెక్రటరీ బెజవాడ రవి, ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎస్ పోలయ్య, రాష్ట్ర మెయింట్ నేన్స్ కమిటి మెంబర్ పి కొండల రావు, జిల్లా ట్రెజర్ జి ఓబులయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ శేఖర్ నాయుడు, జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ కె రామకృష్ణ, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ డీసీహెచ్ అంజయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె వెంకట్రావు అతిథులుగా పాల్గొన్నారు. పొదిలి డిపో ఈయు గౌరవ అధ్యక్షుడు నాయకులు ఎం షరీఫ్, జె కాలేబు, దివాకర్, భాషా, రమేష్, రోషన్, వెంకట్రావు, ఎస్‌కే జిలానీ, బాబా వలి, మీరా, గ్యారేజి సెక్రటరీ సుబ్బారావు, మహిళా నాయకులు చంద్రకళ, పద్మ, విజయలక్ష్మి, లక్ష్మ, పండరి, దరియాబి, కాంతమ్మ, నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశములో ఎంఎంయుఏ నుంచి ఏఎస్ రావు, డ్రైవర్, టీకే. రావు, డ్రైవర్, ఎస్ శ్రీను, డ్రైవర్‌లు ఈయులో చేరారు. ఈ సమావేశంలో డిపో లోని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశములో డిపో కమిటీలో వచ్చిన ఖాళీలలో క్రొత్త వారిని తీసుకొనుటకు తీర్మానించారు. సమావేశంలో చెప్పిన సమస్యలతో పాటుగా డిపోలోని మరికొన్ని సమస్యలతో డీఎంకు మెమొరాండం ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించక పోతే తదుపరి కార్యాచరణ నిర్ణయించాలని తీర్మానించారు. అందరూ ఐక్యంగా యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలని తీర్మానించారు.






# అందరి మన్ననలు పొందిన ఉపాధ్యాయుడు సుధాకర్

## రాష్ట్ర ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 5)**

అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ విభిన్నమైన శైలితో మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్సిసి అధికారిగా విద్యార్థులను క్రమశిక్షణతో ముందుకు నడిపినటువంటి సుధాకర్ అందరూ మన్ననలను పొందారు. మార్కాపురం డివిజన్లో ప్రత్యేకమైన శైలితో ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయుడిగా విభిన్నమైన సేవలు తాను పనిచేస్తున్న ప్రతి స్కూల్లో అందించినటువంటి సుధాకర్ అర్ధవీడు మండలం కాకర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాను పెద్దారవీడు మండలం కలనూతల గ్రామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గాను అటుపిమ్మట మార్కాపురం నియోజకవర్గంలోని తర్లపాడు జడ్పీహెచ్ఎస్ నందు ప్రస్తుతం సేవలందిస్తున్నారు. తర్లపాడు ఉన్నత పాఠశాల 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల అందరినీ ఏకం చేసి వారి యొక్క ఆర్థిక హార్దిక సహకారంతో 63 లక్షల రూపాయలు చందాలుగా రాగా పూర్వ విద్యార్థుల నుండే ఒక కమిటీని ఏర్పాటు చేసి జాయింట్ అకౌంట్ ను ఏర్పాటు చేసి ఆ పాఠశాల 100 సంవత్సరాల ఫంక్షన్ సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణాలను చేపించినటువంటి ఘనత ఈరోజు సుధాకర్‌ను రాష్ట్ర ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసిందని మార్కాపురం డివిజన్లోని సుధాకర్ స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. తనకున్నటువంటి విలక్షణమైన ఆలోచనలతో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన మార్కాపురం డివిజన్లోని అటవీ ప్రాంతం కాకర్ల కలనూతల వంటి గ్రామాలలో సేవలు అందించినటువంటి సుధాకర్ ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి దళిత బడుగు బలహీన వర్గాల పిల్లల యొక్క ఉన్నతి కోసం మార్కాపురంలోని బీసీ సంఘ నాయకులు పిఎల్‌పి యాదవ సహకారంతో దూదేకుల చిన్న మస్తాన్ ద్వారా కలనూతల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రస్సును 40 వేల రూపాయలతో ఇప్పించుకోవడం జరిగింది. అదేవిధంగా తన మిత్రులందరికీ సహకారంతో బీసీ సంఘ సభ్యులు సహకారంతో కలనూతల పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు కటిక నేలపై కూర్చొని విద్యాభ్యాసం చేస్తున్నటువంటి పరిస్థితిని అధిగమించాలన్న ఉద్దేశంతో సుమారు మూడు రూములకు నాడు నేడు కార్యక్రమం రాకముందే బల్లలను ఏర్పాటు చేయడంతో కలనూతల గుండం చర్ల నాగులవరం వంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో సుధాకర్ ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన సుధాకర్ బీసీ కులాల అభివృద్ధి కోసం వారికి తన చేతనేనంతలో సహకారాన్ని అందిస్తూ తన వంతుగా అవసరమైన సందర్భంలో పూర్తి సమయాన్ని కేటాయిస్తూ ముందుకు సాగుతున్నారు. మార్కాపురం ప్రాంతం వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో ఇక్కడున్నటువంటి విద్యార్థిని విద్యార్థులలో ఉద్యోగం కోసం ఎంఐసిఈ అనేటువంటి మైస్ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసినటువంటి ప్రముఖులలో సుధాకర్ ఒకడు.. మైస్ లో కోచింగ్ తీసుకున్నటువంటి అనేకమంది అభ్యర్థులకు ఏపీపీఎస్సీ వారి గ్రూప్ తో ఉద్యోగాల్లోనూ డీఎస్సీ లోని టీచర్ ఉద్యోగాల్లోనూ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల్లోనూ ఎయిర్ఫోర్స్ ఉద్యోగాల్లోనూ స్థానం సంపాదించారంటే దానిని బట్టి సుధాకర్ అతని మిత్రులు చేసినటువంటి నిర్విరామ కృషి ఎంతో ఉందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ కొనియాడారు. తన పరిధిలో ఉన్నటువంటి ఎటువంటి పని అయినా సరే అవసరార్థులు అడిగిన వెంటనే వారికి ఆ పని చేసి పెట్టడానికి ఉన్నటువంటి అన్ని మార్గాలను వెతికి నలుగురిని మెప్పించి ఎవరిని ఇబ్బంది పెట్టకుండా సహకారం అందించడం సుధాకర్ స్పెషాలిటీ అని పి ఎల్ పి యాదవ తెలిపారు. అనేకమంది అగ్రవర్ణ పేదల యువకులు సుధాకర్ను ఒక రోల్ మోడల్‌గా చూస్తారని, పేద వర్గాల వారు సుధాకర్ ద్వారా లబ్ధి పొంది కోచింగ్ సెంటర్లకు డబ్బులు కట్టకపోయినా అవకాశం ఇవ్వడంతో కష్టపడి వారందరూ కూడా ఉద్యోగాలు సాధించారని ఇటువంటి విభిన్నమైనటువంటి లక్షణాలు ఉన్నటువంటి సుధాకర్ తప్పకుండా జాతీయ ఉత్తమ ప్రధానోపాధ్యాయ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోవాల్సినటువంటి స్థాయి కలిగినవాడని యాదవ్ తెలియజేశారు. ఈరోజు సుధాకర్ చేసినటువంటి అనేక సేవా కార్యక్రమాలు గుర్తింపుగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు సుధాకర్ కు ప్రశంసా పత్రాన్ని ఇచ్చి అభినందించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని కూడా ఆయన తెలియజేశారు. మార్కాపురం వంటి వెనకబడ్డ ప్రాంతంలో సుధాకర్ వంటి వారు బహు అరుదుగా ఉన్నారని చెప్పి ఆయన కొనియాడారు.

# వినాయకుని విగ్రహం వద్ద శ్రీకృష్ణ యాదవ్ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యుల ప్రత్యేక పూజలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)**

గణేష్ నవరాత్రుల్లో భాగంగా కుట్టుబోయినపాలెంలోని కుట్టుబోయిన ఖాళీ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలాపూర్ గణనాథుడిని శ్రీ కృష్ణ యాదవ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాపూర్ గణనాథుడి ఆశీస్సులతో కుటుంబ సభ్యులు, అలాగే ప్రజలు ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుట్టుబోయిన కోటి యాదవ్, తుమ్మకూరి హనుమంతరావు, దొర యాదవ్, కుట్టుబోయిన వెంకటసుబ్బయ్య యాదవ్, చిన్ని, కుట్టుబోయిన అజయ్ యాదవ్, ఒంటెలు సాయికృష్ణ యాదవ్, కుట్టుబోయిన వంశీ యాదవ్, కుట్టుబోయిన శీను యాదవ్, కుట్టుబోయిన బలరాం యాదవ్, గుమ్మడి అభినయ్ యాదవ్, గుమ్మడి వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొని దర్శించుకున్నారు.

# బెల్లంకొండ కాలేజీలో ఉపాధ్యాయ దినోత్సవం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 5)**

బెల్లంకొండ కాలేజీ, వీరిశెట్టి జూనియర్ కళాశాల వారు సంయుక్తంగా బెల్లంకొండ కాలేజీ ప్రాంగణంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక ఆటపోటీలను నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్, రన్నింగ్ రైస్, కప్ప గంతులు వంటి ఆటల్లో ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా కోలాట ప్రదర్శన చేసి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ వీరిశెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు గారు విద్యార్థులకు విలువైన సందేశం అందించారు. గురువుల ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ఆయన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు కూడా తమ గురువుల గురించి హృద్యమైన భావాలను వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను సత్కరించడం, వారికి గౌరవం చూపడం తమ అదృష్టంగా భావిస్తున్నామని విద్యార్థులు పేర్కొన్నారు.







# యువతకు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శం

### శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు

### నృత్యాలతో ఆకట్టుకున్న విద్యార్థులు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 5)**

ప్రపంచ ప్రఖ్యాత తత్త్వ శాస్త్రవేత్త సర్వేపల్లి రాధాకృష్ణ న్ స్ఫూర్తితో విద్యార్థులు జీవితంలో ఘన విజయాలను సాధించేందుకు ముందుకు రావాలని సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస రావు పేర్కొన్నారు. శుక్రవారం శర్మ కళాశాలలో ఏర్పాటైన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు, సర్వేపల్లి రాధాకృష్ణ న్ ఉపాధ్యాయ వృత్తి లోకి ప్రవేశించి భారత దేశానికి రాష్ట్రపతిగా విశిష్ట సేవలు అందించారని వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావుతో పాటు అధ్యాపకులను అధ్యాపకేతర సిబ్బందిని ఘనంగా సత్కరించారు, విద్యార్థులు నృత్యాలతో ఆకట్టుకున్నారు. శర్మ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ గాయత్రి సంచాలకత్వం వహించారు.

## జిల్లా అవార్డు అందుకున్న చిన్నకంభం ఉపాధ్యాయుడు



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 5)
మండలంలోని చిన్నకంభం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న బూదాల నాజీర్ సురేష్ బాబు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన మీటింగ్ హాల్లో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ, ఏపి మార్కెటింగ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, డిఆర్వో బి చిన ఓబులేసు, మేయర్ గంగాడ సుజాత, డిఈవో కిరణ్ కుమార్ చేతుల మీదుగా ఆయన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, ఎంఈవోలు, సిఆర్పిలు ఆయన విద్యా సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## ఉలవపాడులో మిలాద్ ఉన్ నబీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)
మండల కేంద్రమైన ఉలవపాడులో మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా శుక్రవారం ప్రజా వైద్యశాల అయినటువంటి డాక్టర్ వెంకయ్య హాస్పిటల్లో రోగులకు పండ్లు, పాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు రిజర్వ్‌లోని మస్జిద్ ఏ రజా కమిటీ పాల్గొన్నారు.

## బాలికను విశ్వ జనని బాలల ఆశ్రమానికి అప్పగింత






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)
(మాణికల ముత్యాలు) బాలిక యొక్క తల్లిదండ్రులను గుర్తించటం జరిగింది. తండ్రి పేరు మాణికల మల్లయ్య, తల్లి పేరు నాగమణి. సదరు బాలిక తల్లిదండ్రులు ఇద్దరు కూడా విడిపోయి తండ్రి వేరే ఆమెను వివాహం చేసుకొనగా, తల్లి నాగమణి మరొక వివాహం చేసుకొని వేరేగా కాపురం ఉంటున్నారు. సదరు బాలిక తండ్రి అయిన మల్లయ్యను పోలీస్ స్టేషన్ కు పిలవగా సదరు మల్లయ్య పూర్తిగా మద్యం మత్తులో ఉండటం వలన సదరు బాలికను వారి తండ్రికి అప్పగించటం శ్రేయస్సు యోగ్యం కాదని, దానికి తోడు సదరు బాలిక కూడా తన తండ్రితో వెళ్లడానికి నిరాకరించినందున,చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ అయిన మాధవి సూచనల మేరకు సదరు బాలికను కొడవలూరు మండలంలోని, రాజుపాలెంలోని విశ్వ జనని బాలల ఆశ్రమంలో చేర్పించారు. సదరు బాలిక తల్లిదండ్రులను గుర్తించటానికి సహాయపడిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# అవోపా ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 5)
పొదిలి పట్టణం రథం రోడ్‌లోని యన్‌జిఓ అసోసియేషన్ భవనంలో అవోపా ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవోపా పొదిలి ,మర్రిపూడి, కొనకనమిట్ల కమిటీ ఆధ్వర్యంలో సభ్యుల సమక్షంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు ఉపాధ్యాయ వృత్తి






గౌరవప్రదమని ఉపాధ్యాయులు సమాజ నిర్మాణం లో పరోక్షంగా ప్రత్యక్షంగా భాగస్వాములవుతారని కొనియాడారు. మండలంలో సేవలందించిన సీనియర్ ఉపాధ్యాయులైన టీవీ సుబ్రహ్మణ్యం, గర్రె రమేష్ బాబు, దివ్వెల కోటేశ్వరరావు, గోనుగుంట ప్రసూనాదేవి, చవల మాల్యాద్రి, ఉపాధ్యాయ దంపతులను శాలువ కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు.
జ్ఞాపిక బహుమతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా ప్రెసిడెంట్ దివ్వెల కోటేశ్వరరావు, సెక్రటరీ పి నాగేశ్వరరావు, ట్రెజరర్ పి శ్రీనివాసులు, మహిళా ప్రెసిడెంట్ మువ్వల గీత, సెక్రటరీ వై రామలక్ష్మి, ట్రెజరర్ పి సుజాత, అవోపా సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 5)



శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం...చతుర్వేద పారాయణ... విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి, తదితరులు పర్యవేక్షించారు. అనంతరం శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అంబరాన్ని అంటిన ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 5)
స్థానిక విశ్వనాధరంలోని ఎస్‌విఐటి కంప్యూటర్ ఇన్స్‌టిట్యూట్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సంస్థ డైరెక్టర్స్ బద్దిగం వెంకటేశ్వరరెడ్డి, జక్కం రేణుకరెడ్డిలు సర్వపల్లి రాధకృష్ణన్ గురించి వివరిస్తూ, ప్రస్తుత కృత్రిమ విజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికి ఉపాధ్యాయని గొప్పతనము చెక్కుచెదరలేదని తెలిపారు. ఎటువంటి రంగంలో అయినా రానించాలంటే ఉపాధ్యాయుని పాత్ర ముఖ్యమని తెలిపారు. భారీ ఎత్తున కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. ముస్లిం విద్యార్థులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బద్దిగం శ్రీనివాసరెడ్డి, శ్రీను, నరసింహారావు, శ్రావణి పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 5)
స్థానిక విశ్వనాధరంలోని ఎస్‌విఐటి కంప్యూటర్ ఇన్స్‌టిట్యూట్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సంస్థ డైరెక్టర్స్ బద్దిగం వెంకటేశ్వరరెడ్డి, జక్కం రేణుకరెడ్డిలు సర్వపల్లి రాధకృష్ణన్ గురించి వివరిస్తూ, ప్రస్తుత కృత్రిమ విజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికి ఉపాధ్యాయని గొప్పతనము చెక్కుచెదరలేదని తెలిపారు. ఎటువంటి రంగంలో అయినా రానించాలంటే ఉపాధ్యాయుని పాత్ర ముఖ్యమని తెలిపారు. భారీ ఎత్తున కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. ముస్లిం విద్యార్థులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బద్దిగం శ్రీనివాసరెడ్డి, శ్రీను, నరసింహారావు, శ్రావణి పాల్గొన్నారు.

## గొడవ చేసి చంపుతామని బెదిరించారు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 5)
ఫిర్యాది మునీశ్వర్‌తో పాటు 20 మంది సర్వే వర్క్ పనిచేస్తున్నట్లు, ఈ నెల 4న ఫిర్యాదుతో పాటు ఆరు మందితో కరేడు గ్రామంలో ఓరుగంటమ్మ గుడి ప్రాంతంలో ఇండో సోలార్ కంపెనీ తరఫున సర్వే చేస్తుండగా కరేడు గ్రామానికి చెందిన 20 మంది వ్యక్తులు ఫిర్యాది వారి దగ్గరకు వచ్చి గొడవ చేసి చంపుతామని బెదిరించినట్లు, వారి యొక్క ఫోన్లు బలవంతంగా లాక్కుని, సెల్ ఫోన్లు చెక్ చేసి ఫోటోలు, వీడియోలు లేకపోయేసరికి సెల్ ఫోన్లు ఇచ్చినట్లు, అంతట ఫిర్యాది తగు చర్యల తీసుకొనుట కొరకు రిపోర్టు ఇవ్వగా సదరు రిపోర్టు పై ఉలవపాడు పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## శ్రీ కార్యసిద్ధి మహాశక్తీ గణపతిని దర్శించుకున్న మాజీ మంత్రి శిద్దా







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 5)
దూండి గణేష సేవా సమితి ఆధ్వర్యంలో వినాయక చవితి నవ రాత్రులలో భాగంగా విజయవాడలోని సితార సెంటర్ నందు 72 అడుగుల శ్రీ కార్యసిద్ధి మహా శక్తి గణపతి విగ్రహం దర్శించుకొని గణపతి, శ్రీ నగరేశ్వరస్వామి, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులును రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అందుకున్నారు. ఈ సందర్భంగా దూండి గణేష సేవా సమితి అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ దంపతులు శిద్దా రాఘవరావుకి స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటుగా శేష వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా 72 అడుగుల మట్టి గణపతి విగ్రహం గత 10 ఏళ్లుగా వినాయక చవితి నవ రాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసి ఎంతో భక్తి శ్రద్దలతో ఈ మహత్కార్యం నిర్వహిస్తున్న దూండి రాకేష్‌కు అభినందనలు అని, మహా గణపతి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరికి ఉండాలి అని మహా గణపతి దేవుణ్ణి కోరుకుంటున్నట్లు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com